RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES

(A.P Government Act 18 of 2008)

PUBLIC RELATIONS OFFICE

Room No: 79, I-3, Administrative Block

APIIIT- Nuzvid Campus, Krishna District, Andhra Pradesh-521202

Mail: pro@rguktn.ac.in, apro@rguktn.ac.in Mobile: 7382219873, 7989842715

Date: 28.04.2019

RGUKT, APIIIT, Nuzvid.

# ప్రెస్ నోట్

ఈ రోజు ఉదయం 10.గం.లకు ట్రిబుల్ ఐటీ, నూజివీడు ప్రాంగణంలో (సెమినార్ హాల్'లో) నాలుగు ట్రిబుల్'ఐటీ ప్రాంగణాల నుంచి వచ్చిన వంద మంది వైజ్ఞానిక (సైన్స్ సబ్జెక్ట్స్ బోధిస్తున్న) అధ్యాపకులకు అధ్యాపక ప్రేరణాత్మక శిక్షణ కార్యక్రమం మొదలైంది. అధ్యాపకుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి, బోధన స్థాయిని మెరుగుపరచడానికి ఈ శిక్షణా కార్యక్రమం తోడ్పడుతుంది. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగుళూరు మరియు ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్, అమరావతి, & సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యంతో ట్రిబుల్'ఐటీ నూజివీడు ప్రాంగణంలో ఈ కార్యక్రమం ఈ రోజు, రేపు (28-04-19 & 29-04-19) జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఆర్.జి.యు.కె.టి. ఉపకులపతి, ఆచార్య వి. రామచంద్రరాజు గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యాపకులలో బోధన నైపుణ్యాలను పెంపొందించడం, విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగ కల్పనను మెరుగుపరచడం, ఇంక్యుబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడం వంటి విషయాలలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి గణనీయమైన కృషి చేయాల్సిన అవసరం నేడు ఎంతగానో ఉంది. అలానే విశ్వవిద్యాలయ అధ్యాపకులు సమీప ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా కొన్ని సేవలను అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా టాటా కేన్సర్ సెంటర్, టాటా మెమోరియల్ హాస్పటల్, విశాఖపట్నం & అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్, అమరావతి నుంచి విచ్చేసిన డా.డి.రఘునాథరావు గారు విద్య యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్, అమరావతి, గౌరవ కార్యదర్శి అయిన ఆచార్య బసవేశ్వర రావు గారు విజ్ఞాన శాస్త్రాల ఆవశ్యకతను, విశ్వవిద్యాలయాలలో జరగవలసిన పరిశోధనల ప్రాముఖ్యతను గురించి తెలిపారు.

సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, CEO అయిన ఆచార్య ఏ. కృష్ణారావు గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 80 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి, శిక్షణ ఇచ్చిందని, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, యు.కె. సైన్స్ సిటీ ఇచ్చిన శిక్షణను ప్రోత్సహించిందని పేర్కొన్నారు.

ట్రిబుల్ ఐటీ నూజివీడు ప్రాంగణం, నిర్దేశకులయిన ఆచార్య డి సూర్యచంద్ర రావు గారు విద్యా విధానంలోని మౌలిక భావనలను అర్థం చేసుకోవాల్సిన తీరులను గురించి వివరించారు.

డా.డి.డి.శర్మ మరియు ప్రొఫెసర్ ఐ.వి. మురళీకృష్ణగారు విద్యలో అనుసరించాల్సిన నూతన బోధనా పద్ధతుల ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు.

రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగుళూరు నుంచి వచ్చిన శ్రీమతి పద్మప్రభు, శ్రీమతి కరిమా అంజున్ గారలు ఈ రెండు రోజుల పాటు అధ్యాపకులకు బోధన స్థాయిని మెరుగుపరచే దిశగా శిక్షణ ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమానికి కన్వీనర్'గా ట్రిబుల్ ఐటీ నూజివీడు-డీన్ అకడమిక్స్ బండి ప్రసాద్ గారు, కో –ఆర్డినేటర్'గా రసాయన శాస్త్ర సహాయక ఆచార్యులు డా. రమాకాంత్' గారు వ్యవహరిస్తున్నారు. నాలుగు ట్రిపుల్ ఐటీల నుంచి వచ్చిన 100 మంది అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.